సడన్ గాళ్

పి యస్. నారాయణ

"ఒరేయ్ అన్నాయ్,

హైద్రాబాద్‌లో చలి మాంచి పట్టులో వుండగానే ఎగ్జిబిషన్ గూడా వచ్చేస్తుంది ఆ చలిలో రగ్గులాంటి స్వెట్టర్ నొకదాన్ని వంటికి తగిలించుకొని ఎగ్జిబిషన్‌లో మనుష్యులను త్రోసుకుంటూ తిరగటం కంటే మీ బ్రహ్మచారిగాళ్ళకు కావాల్సిం దేమున్నది

అందుకే—

నీవు మొన్న ఇక్కడకు వచ్చినప్పుడు వేసుకున్న గొట్టం ప్యాంటు వేసుకొని, ఎఱ్ఱచారల పొడుగు చొక్కా టక్‌చేసి, ఆపైన గచ్చకాయరంగు ఆఫ్ స్వెట్టర్‌ను బిగించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఇన్ఫర్‌మేషన్ స్టాల్‌ముందు తచ్చట్లాడు తుండు— మంగళవారం సాయంత్రం ఆరుగంటల యాభై నిముషాలకు

బుధవారం లేస్తూనే నాకు ఉత్తరం రాసిపడేయ్

గుడ్ లక్

నీ చెల్లాయి—శారద "

రూం తలుపుతీస్తే క్రిందపడివున్న ఉత్తరంలో సారాంశం అది ఆ శారద మహాతల్లి మానాన్నకు స్వయానా అన్నియ్యా అయిన ఓ పెద్దమనిషికి పెద్దకూతురు సరిగ్గా నేను పుట్టిన గంటకే అది పుట్టిం దట— అందుకనే ఆలంఖిణికి అన్నియ్యా నయ్యాను నేను!

ఆ ఎగ్జిబిషన్‌లో నన్ను కలుసుకోమని మరెవరో గూడా రాసివుంటుంది లేకపోతే వాత్స్యాయనగారి మిత్రుడికో రాయించి వుంటుంది

అదీగాకపోతే ఏ దురదృష్టవంతుడికో ఓ పాత చింతకాయపచ్చడి జాడీ ఇచ్చి 'మా అన్నేశ్వరుడు' పచ్చళ్ళకు మొఖం వాచి ఆ పట్నంలో పడివస్తున్నాడు— ఈ జాడీ తీసుకువెళ్ళి వాడికి ఇచ్చారంటే- రోజూ కాస్త టిఫిన్ బాక్స్‌లో పెట్టుకు వెళ్ళి తాజమహల్ హోటల్లో పెరుగన్నంలో నంచుకుతింటాడనో-లేకపోతేవాడు బ్రహ్మ చర్యం అనుభవించ లేక చస్తున్నాడు— మీ పెద్దల్లుడిగారి చిన్నమ్మాయికో, పెద కూతురికో చూపించండి— అని రాసిపడే యించి వుంటుంది

అది నా డ్రస్‌మీద గూడా ఆంక్షలు విధించిందీ అంటే— ఇది చింతకాయ పచ్చడి వ్యవహారం కాదు— పెళ్ళి వ్యవహారమే అయివుంటుందీ అనిపించింది

రాక్షసీ, నిన్నెవ్వరే 'ఆడదీ' అన్నది,

*   *   *

జనం జనం కోలాహలం రంగురంగుల దీపాలు మైక్‌లో పాటల నడుమ ఎనౌన్స్‌మెంట్లు 'ఐదేళ్ళ పిల్లవాడు తప్పిపోయాడు తల్లికోసరం ఏడుస్తున్నాడు పేరు చెప్పటంలేదు ఐస్‌క్రీమ్ కొనియిస్తే మెదలకుండా కూర్చొని

తింటున్నాడు ఆ తల్లి ఎక్కడున్నా వెంటనే వచ్చి ఆ ఐస్‌క్రీమ్ అయిపోయే లోగా ఆ పిల్లవాడిని తీసుకువెళ్ళ ప్రార్ధన' ఓ విన్నపం

పక్కగా డాక్యుమెంటరీలు వేస్తున్నారు పంటలు ఎరువులూ పశువుల పెంపకం

షైం చూసుకున్నాను

ఆరూ నలభై ఎనిమిది నలభై తొమ్మిది యాభై ఆరూ యాభై

"ఏఁవండీ' ఆరూ యాభై అయిం దాండీ'"

తీయటి కంఠానికి తలెత్తాను

"నా పేరు సరోజండీ నేనూ శారదా థిక్ ఫ్రెండ్స్‌మండీ'"

నాకు నోటమాట పెగిల్తేనా॰

"అది నేనంటే పడి చస్తుందండీ'" అన్నది కళ్ళు మూసుకు తెరిచి

'ఈ పిల్లను ఎందుకు కలుసుకోమంది చెప్మా నన్ను'' అనుకొని విస్తుపోసాగాను నేను

"నేనూ అంతేనండి—— అదంటే అంత ప్రేమ!"

తాపీగా ఆ అమ్మాయి మొఖంలోకి చూచాను ఫరవాలేదు అందమైనదే కాదంటే అసలు అందం కంటే తెచ్చిపెట్టు కున్న అందంకాస్త ఎక్కువగానే వున్నది రెండు జడలు వేసుకున్నది గాజుల్లాంటి రింగులు చెవులకు పెట్టేసుకొని ఊరికినే కళ్ళను చక్రాల్లా తిప్పేస్తున్నది

కాస్త కోలుకొని, "మిమ్మల్ని కలవటం చాలా ఆనందదాయకంగా వున్నది నా పేరు సత్యం'" అన్నాను.

"నాకూ అంతే మిమ్మల్ని చూస్తుంటే శారదను చూస్తున్నట్లే వున్నది'" అన్నది సంతోషంగా "మీకు పచ్చిమిరపకాయ బజ్జీలు ఇష్టమేనా అండీ అక్కడ నిల్చొని తింటూ మాట్లాడు కుందాం రండి!"

"మీరేం చదువుతున్నారు?" అన్నాను రెండడుగులు వేసి.

"బి ఎస్ సి ఫైనల్ " అన్నది ఓరగా నా వంక చూస్తూ కాస్త నా వైపుకు మెడ వంచింది నా కెక్కడ వినబడదోనన్నట్లుగా

"బి ఎస్ సి తరువాత ఏంచేద్దామను కుంటున్నారు?" నేనే కాస్త వెనక్కు వంగాను—— మళ్ళా సమాధానం చెప్ప టానికి మీదకొస్తుందేమోనని భయపడు తున్నట్లుగా—— ఓ ముక్కు మొఖం తెలి యని ఆడపిల్ల వెంట అలా ఎగ్జిబిషన్‌లో పడి తిరుగుతుంటే తెలిసిన వారెవరైనా చూస్తే బాగుండదు

"మా శ్రీవారి నడగాలి'"

కాస్త కలవరపడ్డ మాట వాస్తవమే ఈ పిల్లకు పెళ్ళికూడా అయిందా?

నాలో మార్పును గమనిస్తున్నట్లుగా, "అఫ్‌కోర్స్ కాబోయే పరీక్షలయ్యే లోగానే ఎవరో ఒకరు కావాలనే మా నాన్నగారి కోరిక'" అన్నది సిగ్గుపడుతూ న్నట్లుగా నవ్వి

"మీ ఉద్దేశం॰" అన్నాను ఆ అమ్మా యిని చదువుదామన్నట్లుగా

"మంచి వారెవరయినా దొరికితే ఆ మూడు ముళ్ళా వేయించుకోవాలనే నేనూ అనుకుంటున్నాను "

టెలివిజన్ కొనిచూడు!



"మంచివాళ్ళూ అంటే—?"

"నా చేతిక్రిందపడి వుండాలనేది నా ఉద్దేశ్యం కాకపోయినా— నా మాటకు గౌరవం ఇస్తే చాలు" అన్నది పెద్దగా నవ్వి

"చాలా ఫ్రాంక్ ఎండ్ ప్లెయిన్" హృదయపూర్వకంగా అన్నాను. నిజమే.

"థాంక్యూ"

పచ్చిమిరపకాయ బజ్జీలు సలసలా కాగిపోతున్నాయి చింత చెట్టు క్రిందుగా పక్క పక్కగా చేతుల్లో కాగితాల్లో పచ్చి మిరపకాయ బజ్జీలు పెట్టుకొని నిలబడ్డాం.

చలి శరీరాన్ని పొక్కుతోంది

శారద మహాతల్లి ఇద్దరినీ ఇలా మాట్లాడుకోమని ఓ అవకాశాన్ని కలిగించిందన్న మాట

చాలా మంచిపిల్ల

నాకు అందమయిన అమ్మాయిలతో రోడ్ల వెంట తిరగాలనేది ఓ కోరికే అయినా మనస్సును మంచులా పట్టుకున్న 'సిగ్గు' చాలా అవకాశాల్ని జారవిడుచుకునేలా చేసింది

ఎర్రటిఎరుపు అంతకుమించి ఎర్రటి డ్రస్సులో సరోజ వెలిగిపోతున్నదనే చెప్పాలి

కొత్త బజ్జీలు కారం పుడుతున్న య్యేమోననిపించింది. అదే అంటే సరోజ నవ్వింది

"ఈ మాత్రం కారాన్ని భరించలేని వారు జీవితంలో కష్టాల్ని ఎలా భరిస్తారు? నాకు తెలియకుండా వున్నది" అన్నది నా వంక కళ్ళెత్తి చూస్తూ నవ్వి

నేను నవ్వేసి ఊరుకున్నాను

"మీకు ఫారిన్ వెళ్ళాలనే ఉద్దేశం

ఏమైనా వున్నదా?"

"ప్రస్తుతానికి లేదు అవకాశమొస్తే చెప్పలేను

"ఐసీ" అన్నది తలవంచుకుంటూ

చాయ్ త్రాగాం.

మళ్ళీ నడుస్తున్నాం

"హ్యాండీ క్రాఫ్ట్స్‌వారి స్టాల్‌కు వెళ్దాం పదండి మంచి బొమ్మేదయినా సెలక్టు చేద్దురుగాని'" అన్నది సరోజ దారి మారుస్తూ

"పదండి," అనుసరించాను

"నా లెక్క కరెక్టయినట్లయితే మీకు అన్ని సబ్జక్టులలోనూ మంచి మార్కులు వస్తుంటాయి—అవునా' ...న్నది నా వంక చూసి నవ్వుతూ

"ష్యూర్'"

ఫక్కున నవ్వేసింది

"థాంక్యూ నా ఎసెస్‌మెంట్ కరెక్టు'"

మనస్సు చివుక్కుమనే అనుమానం నాకు కలిగింది—నన్ను ఆ అమ్మాయి ఓ పుస్తకాల పురుగు అనుకోవటం లేదుకదా!

"అంతేగాదు టేబుల్ టెన్నిస్ చాంపియన్‌ను గూడా అడపా తడపా కథలు రాస్తుంటాను"

"ఈజిట్"

ఆంగ్లేయబోధిని

పిన్నలు, పెద్దలు ఆంగ్లము రానివారు మా ఆంగ్లేయబోధిని సహాయంతో 60 దినములలో ఆంగ్లము నేర్చుకొనవచ్చును వెల రూ 10/-

తమిళ-తెలుగు స్వబోధిని

తమిళభాష రానివారు మా తమిళ-తెలుగు స్వబోధిని సహాయంతో 35 దినములలో తమిళం నేర్చుకొనవచ్చును వెల రూ 3/-

హిందీ-తెలుగు స్వబోధిని

హిందీ భాషను అతి సులభముగా అందరు 30 దినములలో హిందీ-తెలుగు స్వబోధినిద్వారా అతి త్వరలో నేర్చుకొనవచ్చును వెల రూ. 4/-

పై వాటికి పోస్టేజి అదనము.

బాలసరస్వతి బుక్ డిపో (ఫోన్: 29868) మద్రాసు 600 001



"ఇంకేమైనా చెప్పమంటారా?" కష్టంగా అన్నాను

"నోనో అఫెండ్ అయినట్టున్నారు" అన్నది కాస్త తడబడి

"లేదండి మీరు నా చెల్లెలికి థిక్ ఫ్రెండ్ సరదాగా ఒక గంట కాలక్షేపానికి ఇక్కడకు వచ్చాం ఇందులో అఫెండ్ అవాల్సిందేమున్నది?" తేలిగ్గానూ నిర్లక్ష్యంగానూ అన్నాను

"అంతేనా?" అన్నది—ఆ కళ్ళల్లో తెలియని నిరాశ కనబడీ కనబడకుండా నా కళ్ళబడింది

"అవును ఇంకో గంటలో విడిపోబోయే మనం, మనస్సులు కష్టపెట్టుకోవడం దేనికి?'' చిన్నగా నవ్వాను ఆ అమ్మాయిలో లీలగా మెదులుతున్న పొగరుకు కళ్ళాలు వెయ్యాలనుకోవడమే నా ఉద్దేశం

"సారీ!"

"ఎందుకు సారీ?"

"మీరు నిజంగా అఫెండ్ అయ్యారు నేను తప్పుమాట ఏవన్నానబ్బా!" అన్నది కళ్ళు పెద్దవి చేసుకొని

నిజంగా ఆ కళ్ళను అప్పుడే చూడాలి!

ఆ కళ్ళే నావైతే

"శారదా! నీవు ఇంకా అంత దూరాన ఎందుకున్నావ్?" అనుకున్నాను మనస్సులోనే కసిగా

"మీరలాగే వుండండి ఫుటోలవాడిని పిలుచుకు వస్తాను!" అందామని గూడా అనిపించింది

అదుగో

ఆవిడ అమ్మాయి అయిపోయింది నా కళ్ళ ముందున్న ఆమెను కన్నార్పకుండా

చూస్తూంటె సిగ్గు ముంచుకొచ్చింది

"సరోజా సరోజా!" అనుకున్నాను బేలగా.

"ఏంవండీ ఇప్పుడు హ్యాండీ క్రాఫ్ట్‌కు వద్దుగాని ప్లెయింగ్ వీల్ ఎక్కుదాం పదండి, పీచుమిఠాయి కొనుక్కొని తింటూ కూర్చుంటే బాగుంటుందండీ" అని నా చేయి పట్టుకొని ఆ జనంలో లాక్కు వెళ్ళసాగింది

నేను ఆ అమ్మాయి చేతి నుండి నా చేతిని విడిపించుకుంటూ, "ఇప్పుడు అది ఎక్కటం అంత అవసరమంటారా?" అన్నాను.

"సరదాగా ప్లీజ్"

"మనకు తెలిసినవాళ్ళెవరైనా చూస్తే బాగుంటుందంటారా? ఆలోచించండి"

సరోజ నా వంకే చూస్తూ పెదిమను కొరుక్కోసాగింది కళ్ళు చికిలించి నా మొహంలోకే చూస్తోంది

"ఛసీ సారీ" అన్నది

కోపం వచ్చిందన్నట్లుగా మూతి గూడా బిగించింది

ఆ మూతి బిగించిన తీరు నాకు నవ్వే తెప్పించింది

ఆడది ఏం చేసినా అందమే

"మీరు చాలా బాగున్నారు" అన్నాను తన్మయంగా ఆ అమ్మాయి మొహంలోకే చూస్తూ

"థాంక్యూ"

"ఇక శెలవు ఇప్పిస్తారా?" గడియారం చూచుకుంటూ అన్నాను

"ఓకే ఫర్‌మిలేంగే"

"థాంక్యూ"

* * *

"ఒరేయ్ అన్నాయ్,

ఈ చెల్లిని క్షమించేసి ఈ రోజు కాస్త ఎగ్జిబిషన్‌కు వెళ్ళిరా

నళ్యంవారి నవ్వే బొమ్మదగ్గరకు నడు.

అక్కడకు పదడుగుల దూరంలో ఆ బొమ్మను చూస్తూ నిలబడి వుంటుంది వంటరిగా ఓ పిల్ల గులాబిరంగు చీరె కట్టుకొని, గులాబిరంగు జాకెట్టు తొడుక్కొని కుడి చెంపమీదగా గులాబీ పువ్వు పెట్టుకొని అయిదడుగుల నాలుగంగుళాల 'రాధ' నీ కోసరమే ఎదురు చూస్తూ నిలబడి వుంటుంది

కనుక అన్నయ్యా—

ఇవాళ రాసిపడేసినట్లే రేపూ ఒకటి రాసిపడేయ్ నా మొఖాన

అబ్బ నీ పెళ్ళికాదుగానీ నా కెన్ని కష్టాలు వచ్చినయ్‌రా తండ్రీ

అన్నట్లు నీవు వెళ్ళటానికి టైం ఏడ్చిందిరోయ్

అది ఏడుగంటల పదినిముషాలు

—శారద"

ఓసినీ ఆలోచన మండా

నిన్ననే రాసి ఏడవగూడదూ ఈ సంగతి గూడా

కానీయ్

శారద మహాతల్లి తలుచుకుంటే తిరుగేమున్నది

ఏడుగంటల అయిదు నిముషాలకు నవ్వుల బొమ్మదగ్గరకు జేరాను

అక్కడ వుండనే వున్నది ఆ అమ్మాయి

దగ్గరికల్లా వెళ్ళి రెండు చేతులూ జోడించి, "నా పేరు సత్యం నేను



ఇంట్లో వస్తువులన్నీ అమ్మి
కొన్నానోయ్ దీన్ని!!!

శారదకు అన్నయ్యను!" అన్నాను

ఆ అమ్మాయి కలవరపడింది కళ్ళు రెపరెపలాడిస్తూ,సిగ్గుపడుతున్నట్లుగా నవ్వి తలవంచుకుని అన్నది

"నమస్తే నా పేరు రాధ' నేనూ శారదా ఫ్రెండ్స్‌మండీ'"

"చాలా థిక్కా?" అన్నాను కొంటెగా ఆ అమ్మాయివంక చూస్తూ

రాధ కాస్త నలుపేగాని— మొఖం లోని ఆ కళ నలుపును విరిచేస్తోంది ఆ పైన అరచేతులంత కన్నులు ఒక్క జడే వేసుకొని ఒత్తుగా చెవులకు రవ్వల దుద్దులు పెట్టుకుంది మెళ్ళో వంటిపేట గొలుసు

సింపుల్‌గా అందంగా వున్నది

"అలా వెళ్దామా'"

"పదండి'"

ఇద్దరం నడుస్తున్నాం పక్కపక్కగా

గుడ్డలషాపులు దుప్పట్లు మాట్లాడే బొమ్మలు గాజులషాపులు ఆడవాళ్ళ అలంకరణ సామాగ్రి పింగాణీ పాత్రలు

పక్కకు చూచాను ఆ అమ్మాయి వస్తున్నదా అన్నట్లుగా మాట్లాడదేం?

నాకే సిగ్గు నాకు మించిన సిగ్గులా వున్నది

"మీరేం చదువుతున్నారు?" నేనే చొరవ తీసుకొని ఇంటర్వ్యూ మొదలు పెట్టాను

"బి ఎ ఫైనల్ అండీ'"

"తరువాత?"

"గృహిణిగా గడపాలని నా ఆశయం. అయితే చక్కటి ఉద్యోగం ఏదైనా వస్తే చేయాలనేది కోరికే అయినా— అనుకున్న వన్నీ అవ్వాలనే ఎక్కడున్నది?" నిరాశగా అన్నది

"ధృఢ నిశ్చయమే వుండాలిగాని ఎందుకు లేవు?" వింతగా చూచాను "మా హాబీస్ తెలుసుకోవచ్చా?"

"భానుమతి పాటలంటే చెవికోసుకుంటాను"

తలెత్తి ఆమె చెవులవంక చూచాను గాట్లేమైనా వున్నయ్యా అన్నట్లుగా

ఆమె నా ఆలోచనను గ్రహించిందల్లే వున్నది సిగ్గుగా నవ్వింది

"ఎంబ్రాయిడరీ నేర్చుకున్నాను మంచి మంచి డిజైన్స్ కుట్టటం సరదా ట్రాజడీ సినిమాలు లైక్ చేస్తాను!"

"అదేం?"

"ఎందుకో చెప్పలేను నేను కాస్త సీరియస్ మనిషిని!"

"ఐసీ!" ఒక్క-క్షణం ఆగాను "మీకు సంగీతం వచ్చా?"

"కొద్దిగా!"

"మీరు కథలు చదువుతుంటారా?"

"ఎప్పుడన్నా!"

"మీ భర్తగారికి ఫారిన్ ఛాన్స్‌వస్తే ఆయనతో వెళ్ళటానికి ఇష్టపడతారా లేకపోతే ఆయన వచ్చిందాకా ఎదురు చూస్తూ భారతదేశంలోనే వుండిపోతారా?"

"నాకైతే మనస్సులో వెళ్ళాలనే వుంటుంది ఆయనకు వీలుపడాలి గదా ఆపైన మిగతా పరిస్థితులు"

"రోజ్‌మిల్క్ త్రాగుదాం!"

"పదండి!"

నడుస్తున్నాం యిద్దరం సముద్రంలో ఈదుతున్నట్లుగా

మీకు పచ్చి మిరపకాయ బజ్జీలు యిష్టమా?" నిన్నటి గలగలలాడే సరోజ కళ్ళ ముందు కదిలింది.

ఆమె పరుగులెత్తే మహా ప్రవాహం అయితే రాధ నిదురపోయే సెలయేరు ఆమె మొఖంలోని ఎరుపు ఆమె అందాన్ని ఎలా పెంచుతుందో, రాధ నలుపు రాధకూ ఎస్సెట్టే ఆమె రెండు జడలు, ఆమె రింగులు ఆమెకే సరిపోయినయి

రాధ ఒంటిజడ, దిద్దులు, ఆ ముక్కుపుడక—ఈ అందం మాత్రం ఎవ్వరికి దొరుకుతుంది

శారదా! నన్ను ఇలాంటి ఫిక్స్‌లో పెట్టినందుకు నిన్ను చంపేస్తాను రాక్షసీ!

యిద్దరం మిల్క్-బూత్ దగ్గరకు వచ్చేటప్పటికిగాని నా ఆలోచనలు తెగలేదు

అప్పటికే—

రాధ రెండు బాటిల్స్ తీసుకొని ఒకటి నాకందిస్తోంది

వడివడిగా నేను డబ్బులివ్వబోయాను

"నేను ఇచ్చేశానులేండి!"

"నోనో మీరివ్వట మేమిటి శారద నన్ను చంపేస్తుంది"

"నన్నా చంపేస్తుంది" అన్నది చిన్నగా నవ్వుతూ

నవ్వితే బుగ్గలు సొట్టపడి, పెదాలు అదోవిధంగా విరిగి రాధ అందమే అందం అన్నట్లుగా వున్నాయి,

ఒకటి రెండుసార్లు ఓరగా రాధ ముఖంలోకి చూచాను, అదే సమయంలో నా ముఖంలోకి అలాగే చూస్తున్న ఆమెలో తడబాటును పట్టేసి నాలో నేను నవ్వుకున్నాను

జీవితం పరుగులెత్తాలంటే సరోజ కావాలి. పరుగులెత్తటంలో మంచు గడ్డలు

టెలివిజన్ కొనిచూడు!



దొర్లవచ్చు రాళ్ళు రప్పలు ఎదురవ్వవచ్చు. దెబ్బలు తగలవచ్చు అయితేనేం ఆకాశంలో విహంగంలా ఎగరవచ్చు లేక సాఫీగా భూమ్మీద రాధతో నడవాలా జీవితంలో థ్రిల్ వుంటుందో లేదో ఆనందం లభిస్తుందో లేదో ట్రాజడీ లైక్ చేసే రాధ జీవితంతో నా జీవితం ఏమో

శారదా, ఐ కిల్ యూ

"రేపుదయాన శారదకు ఏం రాయమంటారు?" అన్నాను తిన్నగా ఆమె మీదకు వంగుతున్నట్లు మెడవంచి

"రమ్మనమని రాయండి." అన్నది నవ్వి నా ప్రశ్నకు సమాధానం తప్పించేసింది

దూరంగా కనబడుతున్న ఫ్లయింగ్ వీల్‌ను చూస్తుంటే మళ్ళీ సరోజ కళ్ళ ముందు ఎగురుతూ కనబడింది

"ఫ్లయింగ్ వీల్ ఎక్కుదామా?" అన్నాను ఆశగా

ఆమె సమాధానం నాముందు జీవితానికే సమాధానంగా చేసుకుందామా అనిపించింది ఒక్కక్షణం.

ఆశగా ఆమె మొఖంలోకి చూచాను

"సారీ, వద్దండీ నాకు భయం." అన్నది

నన్ను నిరాశ కృంగతీసిందనేది నిస్సందేహం.

* * *

మరునాడు సాయంత్రం భయం భయంగా గది తలుపు తీశాను

ఆ రాక్షసి మరో ఉత్తరం రాయలేదు గదా?

మైగాడ్ ఉన్నదక్కడ

"అన్నాయ్,

సాయంత్రం ఏడుగంటలకు చంద్ర శేఖరం బాబాయ్ నీ రూంకు వస్తాడు ఎక్కడికీ వెళ్ళకుండా పెండ్లి కొడుకులా తయారయి కూర్చో రేపు నీవు నాకేం ఉత్తరం రాయనక్కర లేదు—

—శారద"

చేసేదేమున్నది

వడివడిగా తయారయి రెడీగా కూర్చు న్నాను

అరగంటలోనే మా బాబాయ్ వచ్చాడు 'రెడీనా' అంటూ.

'యస్' అన్నట్లుగా నవ్వాను

"అయితే బయల్దేరు"

టాక్సీ ఎక్కాం ఇద్దరం

తరువాత ఓ పావు గంటలో ఆ టాక్సీ ఓ మేడ ముందు ఆగటం, దాంట్లోంచి దిగుతున్న మమ్మల్ని ఓ పెద్దమనిషి లోప లికి ఆహ్వానిస్తూ ఎదురవటం, ఆ పైన మనుష్యుల హడావుడి పిల్లల పరుగులు కర్టెన్ల కదలికలు

సోఫాలో కూర్చున్నాం

అవుదామనుకుంటున్న మా మ గా రు నన్ను అడ్డమైన ప్రశ్నలతో ఉక్కిరి బిక్కిరి చేశారు ఆయన, బాబాయి తెలిసిన వాళ్ళలాగానే నవ్వుకుంటూ మాట్లాడుకుం టున్నారు

ఇప్పటికే ఇద్దరిని చూపించి ఎటూ తేల్చుకోలేని పరిస్థితులలో పడేసిన శారద మహాతల్లి, ఇప్పటి ఈ చూపులతో నన్ను పూర్తిగా అయోమయంలో పడేస్తున్నట్లు గానే భావించాను.

అసలు ఇంతమందిని చూడనేగూడదు చూసిన దగ్గరనుంచీ మనస్సును ఒక వైపుకు లాగటం మహా కష్టం

ఎవరి జీవితం ఎలా వుంటుందో

ఆ యింటి కిటికీలోనుంచి నా ఆలో చనల నడుమ - ఆకాశంలోకి పరుగెత్తే తెల్లటి మబ్బులవంక చూస్తున్నప్పుడు ఇద్దరు అమ్మాయిలు వచ్చి నా ఎదురుగ్గా సోఫాలో కూర్చున్నారు

మైగాడ్!

నాకు కళ్లు తిరిగినమాట వాస్తవమే

సరోజ, రాధా

వాళ్ళిద్దరూ ఒక్కసారే ఇక్కడకు ఎలా వచ్చారో నాకు అర్థంగాని మరో ప్రశ్న

శారదా, నీ గొంతు పిసికేస్తానేవ్ ఇలాంటి వెధవ నాటకాలు ఆడావంటే

కాబోయే మామగారు వాళ్ళిద్దరినీ నాకు పరిచయం చేస్తుంటే ముగ్గురం అమాయ కపు మొఖాలతోనే నమస్కారాలు పెట్టు కున్నాం వాళ్ళిద్దరూ ట్విన్స్‌ట అదా సంగతి

శారద నా నెత్తిన మరో కుంపటిని గూడా పెట్టకుండా ఈ నాటకానికి చివరి అంకం నడిపించేస్తున్నందుకు నాకు కించిత్ సంతోషమూ కలిగింది

కాఫీలయినయి మాటల నడుమ యాపిల్ ముక్కలూ అంగూర్‌లు తిన్న తరువాత

మాటల్లో శారద ప్రసక్తి తప్పలేదు

మరోసారి ఆ అమ్మాయి లిద్దరూ ఆ మొండి శిఖండి వాళ్ళకు ఎంత థిక్ ఫ్రెండో తెలియబరుచుకున్నారు

ఆయనకు నా నిర్ణయాన్ని రేపటికల్లా

తెలియబరుస్తానని మా బాబాయ్ మాట యిచ్చాడు తరువాత బయటకు వచ్చిన అరగంటకు మా బాబాయ్ నాకు చెప్పింది- 'మిగతా అన్ని విషయాలు సెటిల్ అయి నట్లేనని-పిల్ల ఎవ్వరో మాత్రమే నాకు వదిలివేయబడిందనీను।"

ఇంకా ఐదు నిముషాల్లో ఆ యింట్లో నుంచి టాక్సీలో కాలుపెడుతాం అనగా— వెండి భరిణనిండా పోసిన సుగంధభరిత మైన వక్కపొడిని చిటికెడు తీసుకుని నోట్లో వేసుకొని ఎటూ తేల్చుకోలేని ఆలోచనలలో కొట్టుమిట్టాడుతుండగా— రాధ లోపలనుంచి ఏదో పుస్తకం తెచ్చి నాకిస్తూ "శారద కావాలంటే కొన్నాను, ఎవరైనా గుంటూరు వెళుతుంటే పంపండి।" అన్నది

"అలాగే।" అందుకున్నాను

ఆదేదో సైన్స్ పుస్తకం।

బాబాయి రేపు ఉదయం ఆఫీసుకు వెళ్లే లోగా ఫోన్‌చేసి నా నిర్ణయాన్ని తెలియ బరచాలి. నాకు పన్నెండు గంటలకుపైగా టైం యిస్తూ నన్ను నా గదిలో వదిలేసి ఆయన వెళ్ళిపోయాడు.

గది తలుపు తెరుస్తూంటే నాకో అను మాన మొచ్చింది

దబదబా రాధ యిచ్చిన పుస్తకం పేజీలు తిప్పుతుంటే చేతులు వణికినయ్ కళ్ళు తళుక్కుమన్నయి. నాకు దారి దొరి కింది, నాలోని చిక్కుప్రశ్న లన్నిటికీ సమాధానం దొరికింది నాకు అర్థంకాని పజిల్‌కు సొల్యూషన్ దొరికింది.

"థాంక్యూ' డియర్ థాంక్యూ।" దాన్లోని చీటీని తీసి ముద్దు పెట్టుకున్నాను, మనం ప్రేమించేవాళ్ళతోకంటే మనని ప్రేమించేవాళ్ళతోనే జీవితం అందంగా వుంటుంది।

ఆ చీటీలో ఇలా వున్నది

"మీరంటే నాకిష్టం—రాధ।"

నాకూనూ।

* * *

రాత్రి పదిగంటలప్పుడు మల్లెపూల పందిరి మంచం మీద రాధను నా ఒళ్ళోకి లాక్కుంటూ, "థాంక్యూ డియర్ " అన్నాను పదిహేను రోజుల క్రితం అను కున్న మాటనే రిపీట్ చేస్తున్నట్లుగా

"ఎందుకు?"

"నాకు అందమైన దారి చూపించి నందుకు?"

"ఏ దారి?"

"ఇదీ " అంటూ అపురూపంగా దాచుకున్న ఆ కాగితాన్ని లాల్చీ జేబులో నుంచి బయటకు లాగి రాధ చేతిలో వుంచాను "శారద కివ్వమంటూ పూల బాట వేశావ్।"

రాధ ఒక్కక్షణం ఆ కాగితంలోకి విచిత్రంగా చూచి, కళ్లు కాంతివంతమవగా అందంగా పెదాలను విరుస్తూ, "థాంక్యూ సరోజా।" అన్నది

"అదేంవిటి?" ఆత్రంగా అడిగాను

"అది అంతే—థాంక్స్ టూ సరోజ। నాకు తెలియకుండానే అది అలా నా మనసులోని మాటను రాసిపెట్టినందుకు।"

"అంటే।"

నాకర్థమయిపోయింది।

మైగాడ్।

సరోజ తనకు నేను నచ్చలేదని ఎంత అందంగా చెప్పింది?।

★